అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 01 ఆగస్టు 2022 పేజీలు : 04

ఈ సారైనా బండి కదిలేనా..?

లబ్దిదారుల ఇంటి వద్దకు సరుకులు చేరేనా..?

- వీధుల్లో కనపించని నిత్యావసర సరుకుల పంపిణీ బళ్ళు
- రవాణా వాహనాలు సోషల్ మీడియా లో ప్రత్యక్షం
- అధికార యంత్రాంగం పర్యవేక్షణ లోపమే కారణమా ?
- కోట్లాది రూపాయల ప్రజా ధనం వృథా

అనంతపురం జూలై 31, ప్రభాతవార్త

నిత్యావసర సరుకులను పంపిణీ చేసే సంచార పంపిణీ యూనిట్లు (మొబైల్ డిస్పెన్సు యూనిట్ ఆపరేట్లు) కొన్ని వీధుల్లో ఇంత వరకు ఒక సారి కనిపించడం లేదని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. సాంకేతిక సమస్యలు కారణాలు గా చూపుతూ సంచార పంపిణీ యూనిట్‌లను అసలు తిప్పడం మానేశారు. దీంతో లబ్ధిదారులు చౌక ధాన్యపు దుకాణాల వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు తెచ్చుకుంటుంటున్నారు. అధికార యంత్రాంగం పర్యవేక్షణ కరువవడంతో వాటిని ఆపరేట్లు సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో సోషల్ మీడియాలో పలు చోట్ల మనుషులను సంచార పంపిణీ యూనిట్లు రవాణా చేస్తూ ఉన్న వీడియోలు దర్శనమివ్వడం ఇందుకు ఊతమిస్తోంది.దీంతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృథా అవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. లబ్ధిఆరులకు ఇళ్ల వద్దకు సరుకులను చేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2021 జనవరిలో ఈ కార్యక్రమం పత్రిష్టాత్మకంగా ప్రారంభించారు. ఇలా సరుకులను పంపిణీ చేసేందుకు సంచార పంపిణీ యూనిట్ నిర్వాహకులకు ప్రారంభంలో నెలకు 16 వేలు చొప్పున (ఇందులో 10 వేలు నిర్వాహకునికి, 3వేలు ఇంధనం కొరకు, 3వేలు సహాయకునికి) చెల్లించేలా నిర్ణయించారు. అయితే పథకం ప్రారంభం అయిన కొద్ది రోజులకే నిర్వాహకులు తమకు ప్రభుత్వం గిట్టుబాటు కావడంలేదని తాము పనిచేయమనిమొండికేశారు. ఈ పరిణాంతో ప్రభుత్వం దిగి వచ్చి నెలవారీ చెల్లించే మొత్తాన్ని 21 వేల రూపాయలు (నిర్వాహకునికి 13 వేలు, ఇంధనం కొరకు రూ. 3వేలు సహాయకునికి 5వేలు) కు పెంచి వారితో పని చేసేలా ఒప్పఇంచారు. అయితే కొద్ది రోజులు నిర్వాహకులు సజావుగా పని చేసినా తరువాత కాలంలో అసలు వాహనాలు తిప్పకుండా బిల్లును పొందుతున్నారన్న విమర్శలతో పాటు ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక విరాల్లోకి వెళితే

అనంతపురం జిల్లాలో ఉన్న రేషన్ కార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపూర్ణ 241, అంత్యోదయ అన్నయోజన కార్డులు 53390, బిపిఎల్ కార్డులు 596208 మొత్తంగా 649839 ఉండగా వీటికి ప్రతినెల బియ్యం 1072. 758 మెట్రిక్ టన్నులు చెక్కర 48.029 మెట్రిక్ టన్నులు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్నపూర్ణ 256 కార్డులు, అంత్యోదయ అన్న యోజన కింద 50.529 కార్డులు, బిపిఎల్ కింద 5,07836 కార్డులు ఉన్నాయి. వీటి కొఓరకు ప్రతి నెలా బియ్యం.. చెక్కర.. కంది పప్పు ఉమ్మడి అనంతపురం జిల్లాలో (జిల్లా ల విభజన పూర్తి అయ్యే నాటికి పౌరసరఫరాల శాఖ కింద నిత్యావసర సరుకుల పంపిణీ చేసేందుకు వినియోగిస్తున్న వాహనాల వివరాలు ఇలా ఉన్నాయి.

కొత్త జిల్లాల ఏర్పాటుకు మునుపు రెవిన్యూ డివిజన్‌ల వారిగా అనంతపురం రెవెన్యూ డివిన్ పరిధజలో 275 నిత్యావసర సరుకుల ఇళ్ల వద్దకే చేర్చే సంచార పంపిణీ యూనిట్ (మోబైల్ డిస్పెన్సు యూనిట్ ఆపరేట్) లు మంజూరు కాగా 251 మొబైల్ డిస్పెన్సు యూనిట్ ఆపరేటర్లు, ధర్మవరం డివిజన్ పరిధిలో 84 యూనిట్‌లు మంజూరు కాగా 65 యూనిట్‌లు, కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో 123 యూనిట్‌లు మంజూరు కాగా 116 యూనిట్‌లు , పెనుకొండ డివిజన్ పరిధిలో 160 యూనిట్‌లు మంజూరు కాగా 152, కదిరి డివిజన్ పరిధిలో 112 యూనిట్‌లు మంజూరు కాగా 93 యూనిట్లు పనిచేస్తున్నాయి. మొత్తం ఉమ్మడి జిల్లాకు 754 యూనిట్‌లు మంజూరు కాగా 677 యూనిట్లు పని చేయడం లేదని అధికారిక రికార్డులు చెబుతున్నాయి. ఆయా యూనిట్‌ల నిర్వాహకులకు ప్రతినెలా దాదాపు కోటి 42 లక్షలా 17 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇది ఒక అనంతపురం,సత్యసాయి జిల్లాలోనే కాక ఇతర జిల్లాలో పరిస్థిఇ కూడా ఇలాగే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. కరోనా నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కింద పంపిణీ చేసే బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి లబ్ది దారునికి కిలో చొప్పు, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కళా ్యణ అన్న యోజన పథకం కింద ప్రతి లబ్దిదారునికి ఐదు కిలోల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది. అయితే ఈ పంపిణీ నెలలో రెండు విభాగాలుగా విభజించి ఒకటవ తారీఖు నుంచి 15వ తారీకు వరకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసి నిత్యవసర సరుకులను, 15వ తేదీ తర్వాత నుంచి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద సరఫరా చేయబడే ఉచిత బియ్యాన్ని సరఫరా చేశారు. ఈనెల మాత్రం ఇందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఉదయం పూట రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసే నిత్యవసర సరుకులు సాయంత్రం పూట ఉచిత బియ్యం పంపిణీ చేసేలా ఆదేశాలు జారీ చేసిది. సాధారణంగా ఒక కోట పంపిణీ చేసే సమయంలోనే చౌక ధాన ఉయపు దుకాణాలు వద్ద లబ్ధిదారులు బారులు తీరుతున్న పరిస్థితి. ఇప్పఇకే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పంపిణీ చేసే బియ్యం కొరకు వాలంటీర్ల ద్వారా లబ్దిదారులకు ఈనెలకు సంబంధించిన కూపన్లను పంపిణీ చేశారు. కనీసం ఈనెలలోనైనా నిత్యవసర సరుకులను పంపిణీ చేసే సంచార పంపిణీ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేయిస్తే చౌకధాన్యపు దుకాణాల వద్ద రద్దీని నివారించే అవకాశం ఉంది. ఇప్పటికే నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టు దిట్టంగా వ్యవమారించి పర్యవేక్షణ చేయకపోతే ప్రభుత్వ ప్రతిష్ట అబాసు పాలు కాక తప్పదు అన్నది సత్య దూరం కాని విషయం.

పౌరసరఫరాలశాఖ నిర్వీర్యం : తులసిరెడ్డి

ఏపి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గతంలో కాం గ్రెస్ హయాంలో 9 రకాల నిత్యావసర సరుకులు అమ్మ హస్తం అనే పథకం ద్వారా అందజేసేవారని, ప్రస్తు ప్రభుత్వం ఇంటికి రేషన్ అని పథకం ప్రవేశపెట్టి వందలాది వాహనాలను కేటాయించింది. ఊతే ఇంఇంటికి రేషన్ వీధిలోకి కూడా రావడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పౌరసరాశాఖని నిర్వార్యం చేస్తున్నారు.

కనీసం బియ్యం కూడా పంపిణీ చేయడం లేదు : టిడిపి స్టేట్ సెక్రటరీ జేఎల్ మురళి :

రాష్ట్రంలో ఇంటింటికి రేషన్ అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైఎస్ రెడ్డి విజయవాడలో వేలాదిగా వాహనాలు ప్రారంభించారు. ఐతే ఇప్పుడు ఆ వాహనాలు ఎక్కడున్నాయి. ఏమయ్యాయి చెప్పాలి. గతంలో తెలుగుదేశం హయాంలో ఉన్నా అన్నా క్యాన్‌టిన్ ద్వారా పేద ప్రజల ఆకలి తీరిస్తే నేడు ఇంటింటికి బియ్యం పంపిణీ ని కనీసం బియ్యం కూడా పంపిణీ చేసే పరిస్థితిలో వైఎస్ఆర్ ప్రభుత్వం లేదు.

కేసులు పరిష్కారంలో ఆర్ఎఫ్ఎస్ఎల్ ఎంతో ఉపయోగపడుతుంది

రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్రహోంశాఖా మంత్రి తానేటి వనిత

- రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనిత
- అనంతపురం పోలీసుట్రైనింగ్ సెంటర్‌లో ఆర్ఎఫ్ఎస్ఎల్ ప్రారంభోత్సవం
- హాజరైన రాష్ట్ర డిజిపి, ఇతర ముఖ్యులు

అనంతపురం, జూలై 31 ప్రభాతవార్త బ్యూరో

ఏదైనా ఘటన జరిగినప్పుడు త్వరితగతిన పూర్తి చేయాలంటే రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఆర్ఎఫ్ఎస్ఎల్) ఎంతో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖామంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. అనంతపురం పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర హోంశాఖామంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో హోంశాఖామంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంకల్పం మేరకు పోలీసుశాఖలో ప్రతి ఒక్కరూ నిబద్ధ, అంకితభావంతో పని చేస్తున్నారన్నారు. ప్రజలకు సత్వర న్యాయం చేసే దిశగా జీరో ఎఫ్ఐఆర్ తీసుకొచ్చామన్నారు. పరిధుల్లేకుండా బాధి తులకు న్యాయం చేస్తున్నామన్నారు. కరోనా, వరదలు, తదితర విపత్కర పరిస్థితుల్లో పోలీసులు ఎన్నో త్యాగాలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడం అభినందనీయ మన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తీసుకొచ్చామన్నారు. ప్రతి పోలీసుస్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నామన్నారు. దిశ చట్టం అమలులో రాక పోయినప్పటికి ఈ చట్టంలో రూపొందించిన ప్రకారంగా దిశ పోలీసుస్టేషన్లు, తదితర వాటిని ఏర్పాటు చేసి మహిళలకు సత్వర న్యాయం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం రా ష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కేసుల్లో సత్వర ఇన్వెస్టిగేషన్ జరగాలన్న ఉద్దేశ్యంతో ఇక్కడి పిటిసిలో ఈ ల్యాబోరేటరీని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 13 వేల శ్యాంపిల్స్‌ను విశ్లేషించి ఆ నివేదికలు సంబంధిత పోలీసుస్టేషన్లకు పంపే విధంగా ఫోరెన్సిక్ ల్యాబ్‌లు వున్నాలన్నారు. కేసుల పరిష్కా రంలో ఈ ల్యాబ్‌లు కీలకపాత్ర పోషించనున్నాయన్నారు. మరో పెద్ద ఆర్ఎఫ్ఎస్ఎల్ నూతనంగా నిర్మితం కానుందన్నారు. మరింత మెరుగైన ఫలితాలు అందిస్తామన్నారు. 12 మంది సైంటిఫిక్ సిబ్బందితో ఇక్కడ సేవలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర హోంశాఖామంత్రి, రాష్ట్ర డిజిపి, హోంశాఖామంత్రికి జ్ఞాపిక అందచేస్తున్న డిజిపి

అందించనున్నామన్నారు. రాజమండ్రిలో కూడా త్వరలో ల్యాబ్‌ను ప్రారంభించ బోతున్నామని డిజిపి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ ఇక్కడ ల్యాబోరేటరీ ప్రారంభించడం గర్వకారణ మన్నారు. పోలీసులు మరింత మెరుగైన సేవలు అందించనున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జెడ్‌పిచైర్మ న్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహమ్మద్‌సలీం, స్థానిక కార్పోరేటర్ చింతకుంట సుశీలమ్మ, పిటిసి ప్రిన్సిపాల్ మరియు ఐజిపి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్, జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్, రాష్ట్ర పాఠశాల విద ్య నియంత్రణ అండ్ పర్యవేక్షణ కమీషన్ సిఇఒ ఆలూరు సాంబశివారెడ్డి, పలువురు అదనపు ఎస్‌పిలు, డిఎస్‌పిలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు, సిఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ తనిఖీలతో బెంబెలెత్తుతున్న వార్డెన్లు...!

విద్యార్థుల ద్వారా వివరాలు సేకరిస్తున్న అధికారులు

- అలెర్ట్‌గా ఉండాలని వార్డెన్లకు సూచిస్తున్న పలువురు సంక్షేమ శాఖల అధికారులు
- రికార్డులను సరిచేసుకోనే పనుల్లో వార్డెన్లు నిమ్మగం
- అవినీతి, అక్రమాలను అరికట్టడానికే తనిఖీలు అంటున్న విజిలెన్స్ అధికారులు

రికార్డులు తనిఖీలు చేస్తున్న దృశ్యం,

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, జూలై 31 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో గత సోమవారం నుంచి జరుగుతున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలతో వార్డెన్లు బెంబెలె త్తుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఆయా సంక్షేమ శాఖలోని పలువురు అధికారులు అలెర్ట్‌గా ఉండాలని వార్డెన్లను సూచించడంతో రికార్డులను సరిచేసుకోనే పనుల్లో వార్డెన్లు పూర్తిగా నిమగ్నం అయ్యారు. ఉమ్మడి అనంత పురం జిల్లాలో దాదాపు ఎస్సీ-80, బీసీ-110, ఎస్టీ-14, మైనార్టీ- 2, దివ్యాంగ-2 హాస్టల్స్ వున్నాయి. ఇందులో బడుగు బలహీన వర్గాలకు చెం దిన పేద విద్యార్థులే వసతి పొందుతున్నారు.

ఈ విద్యార్థులను రాష్ట్ర ప్రభు త్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. అయితే ఆ పథకాలు విద్యా ర్థులకు సక్రమంగా అందడం లేదని, పలువురు వార్డెన్లు, కొందరు సం క్షేమ శాఖల అధికారులు హాస్టల్స్‌లో అవినీతి, అక్రమాలు పాల్పడుతున్నారనే ఆరో పణలు వస్తుండటంతో వాటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడు ం బిగిం చింది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ హాస్ట ల్స్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవినీతి, అక్రమాలను గుర్తించి నివేది కలను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా విజిలె న్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని జిల్లాల్లో గత నెల జూలై 25వ తేదీ నుంచి ఆయా జిల్లాల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీలు ప్రారంభించారు. మొదటి రోజు జిల్లాలోని కళ్యాణదుర్గం ఎస్సీ బాలికల నెం1 హాస్టల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అదే రోజు తాడిమర్రి బీసీ బాలుర హాస్టల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల వసతి సౌకర్యాలు, నిర్వహణ, నిధుల వినియో గం, ఆరోగ్య, ఆహార విషయాల మీద ఆరా తీసి సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఇలా ప్రతి రోజూ పలు హాస్టల్స్‌లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూనే వున్నారు. దీంతో వార్డెన్లు బెంబెలెత్తిపోతున్నారు. సెలవుల్లో వెళ్ళిన కొందరు వార్డెన్లు, వివిధ పనుల ఒత్తిడి కారణంగా రికార్డులు సరిగా రాయని వార్డెన్లు విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం కావడంతో ఉన్న ఫలంగా సెలవులను రద్దు చేసుకొని, పని ఒత్తిడి వలన సరిగా రికార్డులు రాయని వార్డెన్లు హుటహుటన హాస్టల్స్‌కు చేరుకొని అన్ని రికార్డులను పక్కాగా ఉం డేవిధంగా సరిది ద్దుకోనే పను ల్లో నిమగ్నం అయ్యారు. అంతే కాకుండా కొం దరు వార్డెన్లు, ఆయా సంక్షేమ శాఖలోని కొందరు అధికారులు హాస్టల్స్‌ను ఆదాయ వనరులుగా మార్చుకొని దర్జాగా అవినీతి, అక్రమాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. పలువురు ఏఎస్‌డ బ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూ వోలు తమ తమ పరిధిల్లోని హాస్టల్స్‌ను తూతూ మంత్రంగా పర్యవేక్షణ, తనిఖీలు చేయడం వలన కొం దరు వార్డెన్లు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నట్లు కూడా ఆరోపణలున్నాయి

సంక్షేమ శాఖల అది ,కారులు హాస్టల్స్ తనిఖీలకు వెళ్ళినప్పుడు అక్కడ గుర్తించిన లోపాలను అధి కారులు క్యాచ్ చేసుకొని వార్డెన్ల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతుం డటంతోనే పలు హాస్టల్స్‌లో అవినీతి, అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్న ట్లు ఆరోపణలున్నాయి. సంక్షేమ హాస్టల్స్ లోని పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిది విద్యార్థులకు ఖచ్చితంగా అందేలా చర్యలు తీసుకోవాలని, అవినీతి, అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ అధికారు లు తమ తనిఖీలను నిరంతరం కొనసాగించాలని పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల కోరుతున్నారు.

లక్షలు పోసినా నెరవేరని లక్ష్యం..

- మూలనపడ్డ తాగునీటి ఆర్ఒ ప్లాంట్
- పాఠశాలకు నీళ్ల బాటిళ్లతో రావాల్సిందే
- నాడు - నేడుతో తీరని విద్యార్థుల దాహం

నిరుపయోగంగా మూలనపడ్డ ఆర్ఒ ప్లాంట్

విద్యార్థులు ఇంటి నుండి తెచ్చుకున్న వాటర్ బాటిళ్లు

హిందూపురం టౌన్, జూలై 31 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభు త్వ బడులను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నాడు - నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి లక్షలు పోసినా లక్ష్యం మాత్రం నెరవేరలేదు. పేద పిల్లలు చదివే సర్కారు బడులు అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి జగన్‌మోహన ్‌రెడ్డి ఆశ యాన్ని అధికారులు నీరుగారుస్తున్నారనేందుకు హిందూ పురం మండలం కిరికెర బసవనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న దుస్థితే ఇందుకు నిదర్శ నం. పాఠశాలలో మొత్తం 678 మంది విద్యార్థులు చదువుతున్నారు. నాడు - నేడు మొదటి విడతలో ఈ పాఠశాలకు 58.45 లక్షల నిధులు మంజూరు చేశారు. నాడు - నేడు మొదటి విడత పనులు పూర్తయి నెలలు గడిచాయి. రెండవ విడత నాడు - నేడు పనులు కూడా మొదలయ్యాయి. కానీ ఇప్పటి వరకు కిరికెర బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపయోగంలోకి రాలేదు. దీంతో విద్యార్థులు తాగునీటిని ఇంటి నుండి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. తాగునీటి ఆర్ఒ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను పాఠశాలలోని ఓ గదిలో మూలన పడేశారు. అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఈ పాఠశాల దుస్థితి. ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు ఇచ్చినా ఈ పాఠశాలలో విద్యార్థుల దాహం మాత్రం తీరలేదు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన హెచ్ఎం ప్రభుత్వ ఆదేశాలను పక్కన పెట్టి నాకు నచ్చినట్లే చేస్తా అన్న దోరణితో వ్యవహరిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుని నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విమర్శలు వున్నాయి. ప్రతిరోజు పాఠశాలకు విద్యార్థులు పుస్తకాలతో పాటు నీళ్ల బాటిళ్లు చేతపట్టుకుని తెచ్చుకుంటూ గొంతు తడుపుకోవాల్సిందే. విద్యార్థులు వెంట తెచ్చుకున్న ఒక బాటిల్ నీటినే చేతులు శుభ్రం చేసుకోవడానికి, తాగడానికి ఉపయో గించుకోవాలి. పాఠశాలలో ఇతర అవసరాలకు చుక్కనీరు లేదు. ఆర్ఒ ప్లాంట్ వినియోగించకుండా ఎందుకు మూలనపడేశా రంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫణిరాజును ప్రభాతవార్త వివరణ కోరగా ఆర్ఒ ప్లా ంట్ నుండి వచ్చే వృధా నీరు వెళ్లేందుకు సరైన స్థలం లేకపోవడం వల్ల ఆర్ఒ ప్లాంట్‌ను ఉపయోగించలేద న్నారు. విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా తాగునీటిని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యామ్నాయంగా నీటి సౌకర్యం ఎక్కడ ఏర్పాటు చేశారో చూపాలంటూ ప్రభాత వార్త ప్రశ్నించగా తడబడుతూ మరో గదిలో మూలనపడ్డ నీరు లేని ట్యాంకును చూపించడం విడ్డూరంగా వుంది. అనంతరం ప్రభాతవార్త పాఠశాలలో తాగునీటి సౌకర్యం వుందా అంటూ విద్యార్థులను అడుగగా పాఠశాలలో ఇప్పటి వరకు తాగునీటి సౌకర్యం లేదని హెచ్ఎం ముందే విద్యార్థులు నిజం చెప్పారు. దీనిపై హెచ్ఎం విద్యార్థులపై అసహనం వ్యక్తం చేయడం గమనార ్హం. ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు ఇచ్చినా విద్యార్థుల దాహం తీర్చలేదు కానీ వాస్తవాన్ని దాచడానికి ఓ గురువుగా ఆ ప్రధానోపాధ్యాయుడు పడిన అగచాట్లు సిగ్గుచేటు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తారా లేదా అన్నది చూడాలి.

ఎమ్మెల్యే అనంత ఇంటిలో తేనేటి విందు

- హాజరై హోంశాఖ మంత్రి తానేటి వనిత

హోంమంత్రికి కుటుంబసభ్యులను పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే, పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు

అనంతపురంసిటి, జూలై 30 (ప్రభాతవార్త)

జిల్లా పర్యటకు విచ్చేసి హోంశాఖ మంత్రి తానేటి వనిత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో ఆదివారం తేనేటి విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి హోంశాఖ మంత్రి తానేటి వనితి రాగానే ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, స్థానిక నేతలు పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలను హోంమంత్రి తానేటి వనితకు ఎమ్మెల్మే పరిచయం చేశారు. హోంమంత్రి తానేటి వనితతోపాటు మంతఇ ఉషశ్రీ చరణ్, ఎంపి గోరంట్ల మాదవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ బోయగిరిజమ్మ, మేయర్ వసీం సలీమ్, ఎపి. రాష్ట్రపాఠశాల విద్య నియంత్రణ కమిషన్ సీఈఓ ఆలూరు సాంబశివారెడ్డి పలువురు ప్రజాప్రతి నిధులు , నాయకులు హాజరైయ్యారు.

బాలల కోసం పనిచేసేందుకు ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోండి

శ్రీసత్యసాయి జిల్లా, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ వారి సమన్వయం, భాగస్వామ్యంతో శ్రీసత్యసాయి జిల్లా నందు బాలల కోసం పనిచేయదలుచుకున్న స్వచ్ఛంధ సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికార వర్గాలు ఒక ప్రకటనలో తెలియజేశాయి. బాలల కోసం రూపొందించిన న్యాయచట్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల గురించి జిల్లాలో క్షేత్ర స్థాయిలో అమలు చేయడం, ప్రణాళికలు రూపొందించడం శిక్షణ, అవగాహన సదస్సులు, సెమినార్లు నిర్వహించడం మొదలగు కార్యక్రమాలను జిల్లాలోని స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో రూపకల్పనచేయడం కోసం పోలీస్, విద్య, వైద్య, ఆరోగ్య, కార్మిక, రైల్వే, మహిళా శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ, న్యాయశాఖ, జువైనెల్ వెల్ఫేర్, చైల్డ్‌లైన్, రెవెన్యూ, బీసి, ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ శాఖల మొదలగు శాఖల ద్వారా బాలల కోసం పని చేయు వివిధ శాఖల సమన్వయంతో కమీషన్ భాగస్వామ్యంతో సదరు సంస్థలు పని చేయాల్సి ఉటుందన్నారు. ఆసక్తిగల స్వచ్ఛంధ సంస్థలు, జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంధ సంస్థలు వారి యొక్క పూర్తి వివరాలను ఆగస్టు 15లోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ కార్యదర్శిని, రూనెంబర్ 511, 1వ అంతస్తు, ఎంజిఎం కాపటల్ బిల్డింగ్, చినకాకాని, మంగళగిరి గుంటూరు జిల్లా. మరియు ఈ మేయిల్ *apscpcr2018@gmail.com*కు సంప్రదించాలని కోరారు. కమీషన్ కార్యాలయంలో నమోదు కాబడిన జిల్లా స్థాయి స్వచ్ఛంధ సంస్థలతో మాత్రమే తదుపరి కార్యక్రమాలను జిల్లా స్థాయి అధికారుల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు.

నిత్యపూజలు అందుకున్న ఖాసీంస్వామి

పూజలందుకుంటున్న ఖాసీంస్వామి

బత్తలపల్లి, జులై 31 ప్రభాతవార్త

మండలకేంద్రమైన బత్తలపల్లి ఖాసీంస్వామికి ముజావర్లు నిత్యపూజ నివేధన గావించారు. ఆదివారం ముజావర్లు చావిడిలో పాతేహా చేశారు. అదే విధంగా మండలంలోని గంటాపురం, ముష్టూరు, మాల్యవంతం, రాఘవంపల్లి, యర్రాయిపల్లి, లింగారెడ్డిపల్లి, అనంతసాగరం, వెంకటగారిపల్లి తదితర గ్రామాలలో మొహరం వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాలో బందోబస్తు నిర్వహించేందుకు సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి

శికుమార్ (ఫైల్‌ఫోటో)

బత్తలపల్లి, జులై 31 ప్రభాతవార్త

డబ్బులు ఖర్చుయినా ఉద్యోగం రాలేదని బాధపడిన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ, అనసూయమ్మల కుమారుడు శివకుమార్(23) డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించాడు. ఆ ప్రయత్నంలో ఇంటిలోని రూ. 1.50లక్షల డబ్బును ఈ నెల 16వ తేదీన తీసుకుని బెంగుళూరుకు వెళ్లి దళారులకు ఇచ్చి మోసపోయాడు. ఈ నెల 26న తిరిగి ఇంటికి వచ్చిన శివకుమార్ తోటవద్దకు వెళ్లి చీనిచెట్లకు పిచికారి చేసే పురుగులమందును తాగి బంధువులకు ఫోన్ చేసి అమ్మనాన్నలను సరిగా చూసుకోవాలని చెప్పడంతో వారు అనుమానం వచ్చి తండ్రి వెంకటరమణకు సమాచారమందించారు. వారు తోటవద్దకు వెళ్లి చూడగా అపస్మారకస్థితిలో వున్న కుమారుడు కనిపించాడు. వారు వెంటనే ఆర్డీటి ఆసుపత్రికి తరలించి అక్కడినుండి అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. చేతికందిన కుమారుడు అకాలమరణం చెందడంతో కుటుంభ సభ్యుల ఆవేధన వర్ణనాతీతం. బత్తలపల్లి పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

యధాతథంగా 'స్పందన' కార్యక్రమం

-అధికారులతో సహా కోవిడ్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

పుట్టపర్తి, జులై 31, ప్రభాతవార్త

ప్రతి సోమవారం నిర్వహించే 'స్పందన' గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఆగస్టు 1వ తేదిన యధాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాటు జిల్లాలో ప్రతి డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ స్థాయిలలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యల వినతులతో పాటు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌లను తప్పనిసరిగా జతపరచాలని ఆయన కోరారు.

నేడు ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంపై సమావేశం

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంపై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఉదయం 10:00 గంటలకు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ మీటింగ్ హాలులోని ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

విశ్వబ్రాహ్మణ నూతన కమిటీఎంపిక

నూతన కమిటీ ఎన్నుకున్న దృశ్యం

కొత్తచెరువు, జులై 31, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని విశ్వబ్రాహ్మణ నూతన కమిటీని ఆదివారం ఆ సంఘం నాయకులు ఎన్నుకున్నారు. ఈద్గా గుట్ట వద్ద ఉన్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలోఈ మేరకు విశ్వబ్రాహ్మణ కులస్తుల సమావేశం నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు దంకా నాచారి అధ్యక్షతన నూతన కమిటీని వారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తచెరువు విశ్వబ్రాహ్మణ కమిటీ గౌరవాధ్యక్షులుగా బ్రహ్మయ్యచారి, రెండవ గౌరవ అధ్యక్షులుగా కె.ఆనంద్ చారి, మండల అధ్యక్షునిగా కమ్మర సుబ్బాచారి, ఉపాధ్యక్షులుగా కమ్మర ప్రేమ్‌కుమార్ ఆచారి, ట్రెజరర్‌గా కమ్మర వెంకటరమణా చారి, సెక్రెటరీగా కె.వీరాచారి, జాయింట్ సెక్రెటరీగా కె.గంగాధర చారిలను ఎన్నుకోవడంజరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గురు ప్రసాద్, పుట్టపర్తి మండల గౌరవాధ్యక్షులు గోపాలచారి, సోమందేపల్లి మండల అధ్యక్షులు కె.ఆనంద్ ఆచారి, ఓడిసి మండల అధ్యక్షులు బి.కృష్ణమాచారి, కొత్తచెరువు మండల విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొనడం జరిగింది.

ఏపిపిఎస్‌సి పరీక్షలు విజయవంతం

లేపాక్షి, జూలై 31 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయ, మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో ఆదివారం నిర్వహించిన ఏపిపిఎస్‌సి పరీక్షలు విజయవంతంగా ముగిసినట్లు నవోదయ, మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు, ప్రసాద్‌లు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పరీక్షలు నిర్వహించామన్నారు. నవోదయ విద్యాలయంలో 250 మంది పరీక్షలు వ్రాయాల్సి వుండగా 155 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ బాబు, డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డిలు తనిఖీ చేశారు.

స్టేట్ అరాచకపాలనపై యుద్ధం మొదలెడదాం.. మీ చేతిలో నేను ఆయుధం అవుతా

-వెంకన్న సన్నిధితో పాటు రాష్ట్రంలో అడుగడుగునా అరాచకాలే

-ప్రశ్నిస్తే కేసులు..ఇక చాలు 2024లో మార్పు రావాల్సిందే

-బిసిలు ఏకమవుదాం, రాజ్యాధికారం సాధిద్దాం..గోరంట్లలో జిల్లా స్థాయి యాదవ ఆత్మీయసదస్సు

-హాజరై సంచలన వ్యాఖ్యలు చేసిన పారిశ్రామికవేత్త, ఎన్ఆర్ఐ పుంగనూరు రామచంద్రయాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ రామచంద్రయాదవ్

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గజమాలతో సత్కరిస్తున్న యాదవ సంఘం నేతలు

గోరంట్ల, జూలై 31 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా పరిధిలో మొట్టమొదటి సారి భారీఎత్తున గోరంట్లలో యాదవ ఆత్మీయ సమ్మేళన సమావేశాలు పెద్దఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుంగనూరు ప్రాంతానికి చెందిన యాదవసంఘం రాష్ట్రనేత, పుంగనూరు పారిశ్రామికవేత్త, ఎన్ఆర్ఐ రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన రాకను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి పెద్దఎత్తున యాదవ సంఘం నేతలు ప్రత్యేక వాహనాల్లో భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ నేపథ్యంలో రామచంద్రయాదవ్ పట్టణంలోకి చేరుకోగానే ఆయనకు స్వాగతం పలుకుతూ ఆడు గడుగునా పూలవర్షం కురిపిస్తూ బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో పట్టణంలో ప్రత్యేక వాహనాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ చేరుకోగానే క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఆయనను సన్మానించారు. అనంతరం పట్టణంలోని ఎస్ఎల్‌వి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి నరసింహులుయాదవ్, జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసప్పయాదవ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మునీశ్వరప్ప, సోమందేపల్లి రమేష్‌యాదవ్, సురేంద్రయాదవ్, ఆదినారాయణప్ప, పుట్టపర్తి వెంకటేష్, మదనపల్లి రమేష్‌యాదవ్, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఆర్ఐ రామచంద్రయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్నేళ్లుగా అధిక శాతం వున్న రెండు సామాజిక వర్గాలే రాష్ట్రాన్ని ఏలుతున్నా యని అత్యధిక జనాభా కలిగిన అనేక కులాలు వారి మోచేతిన కాలం గడుపు తున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా ఇప్పటికైనా రాజకీయచైతన్యం అన్ని బిసి వర్గాల్లో రావాలని, ముఖ్యంగా యాదవ కులం అన్ని కులాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగాలన్నదే లక్ష్యమని యువకులు సైతం ముందుండి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచకపాలన సాగుతోందని వాటిపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. ఏకంగా పవిత్రమైన తిరుపతి వెంకన్నను సైతం వదలకుండా రాష్ట్ర వ్యాప్తంగా ధనార్జనే ధ్యేయంగా పాలకులు పాలన సాగిస్తున్నారని 2024లో వాటికి చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. ముందుకు వచ్చే యువత తమ యుద్ధాన్ని ప్రారంభించాలని ఆ యుద్ధంలో మీ చేతిలో నేను కత్తి నవుతానని ప్రసంగిస్తూ అందరిలో ఉత్సాహాన్ని ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. గోరంట్ల పట్టణంలో నూతనంగా నిర్మించబోవు శ్రీకృష్ణమందిరానికి తమవంతు సాయంగా 5 లక్షల విరాళం ఆయన ప్రకటించారు. అనంతరం స్థానిక నాయకులు, జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసప్ప, రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు తదితరులు మాట్లాడుతూ యాదవుల్లో ఐక్యత కొరవడిందని రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే ఇప్పటికైనా చేయిచేయి కలిపి ముందుకు సాగాల్సిన అవసరం వుందని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన 10వ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని కుసుమను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముఖ్యఅతిథి అయిన రామచంద్రయాదవ్‌ను శాలువాలు, పూలమాలలు, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.

లేపాక్షి శిల్పకళ మహా ఆద్భుతం

-జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న దృశ్యం

లేపాక్షి, జూలై 31 ప్రభాతవార్త

భారతదేశంలోని శిల్పకళకు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి ఒక్కరూ లేపాక్షి దేవాలయాన్ని చూసి ఆనందించాలని, ఈ దేవాలయంలో శిల్పాలు మహా ఆద్భుతమని ఇలాంటి దేవాలయాలు వుండడం మనపూర్వీకులు చేసు కున్న పుణ్యఫలాలుగా భావించి ప్రతి ఒక్కరూ దేవాలయం పట్ల భక్తి భావాలతో నడుచుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం లేపాక్షి దుర్గవీర భద్రేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. దుర్గా వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు ఎల్ఐసి రమణలు ఆలయ అర్చకుల ఆశీర్వాదం అందుకున్నారు. త్వరలోనే జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్‌ను లేపాక్షి దేవాలయాన్ని సందర్శించడానికి ఆహ్వానిస్తా మన్నారు. ఆయన వెంట జనసేన జిల్లా కార్యదర్శి ఎల్ఐసి రమణ, జనసేన పార్టీ హిందూపురం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, చిన్న ప్రవీణ్, లోకేష్, అగ్గి శ్రీనివాసులు, కొల్లకుంట్ల శేఖర్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న బిజేవైయం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

అమరాపురం, జూలై 31 ప్రభాతవార్త

బిజేవైయం ఆధ్వర్యంలో ఆగస్టు 8న ఓ యువత రా. తరలిరా అనే కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మడకశిర నియోజకవర్గం మాజీ కనీ ్వనర్ ఎన్. హనుమంతప్ప, బిజేవైయం జిల్లా అధ్యక్షులు రవితేజా రెడ్డి తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యఉగ అవకాశం, యువత ఉపాధికోసం మహిళల రక్షణ కోసం రాష్ట్రం అభివృద్ధి అనే నినాదంతో ఈ కార్య క్రమం చేపడుతున్నట్లు ఈ కార్యక్రమాన్ని బిజెపి పార్టీలోని అన్ని శాఖల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పురుషోత్తం, అమరాపురం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఏమోతిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి తల్లిపాల వారోత్సవాలు

హిందూపురం, జూలై 31 ప్రభాతవార్త

సోమవారం నుండి ఈ నెల 7వతేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బిపిఎస్ఐ కేంద్ర కార్యవర్గసభ్యులు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కేశవులు పేర్కొన్నారు. పట్టణ వ్యాప్తంగా జిల్లా ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రాలు, ఐసిడిఎస్ అంగన్‌వాడి, తదితర చోట్ల తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి వాటి గురించి వివరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ధైర్యంగా ఉండు అండగా ఉంటాను..

కంబదూరు, జులై 31 ప్రభాతవార్త

హరినాథ్‌ని పరామర్శిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

గత వారం రోజుల క్రితం కంబదూరు మండలంలోని ములకనూరు రహదారిలో ప్రమాదానికి గురై హరినాథ్‌కు తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో, అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న హరినాథ్‌ని మంత్రి ఉషాశ్రీ చరణ్ పరామర్శించారు.

అండగా ఉంటాం భయపడకండి

టిడిపి కార్యకర్తలను పరామర్శిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్‌నాయుడు

కంబదూరు, జులై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన కుమ్మర నరసింహులు అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబాన్ని ఆదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని, ఎవరూ భయపడకండని ధైర్యం చెప్పాడు. చంద్రన్న స్ఫూర్తితో రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి మాల నారాయణప్ప రెండు రోజుల క్రితం మరణించగా వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే అయ్యంపల్లి గ్రామానికి చెందిన బెస్త రామ్మోహన్ యాక్సిడెంట్‌కు గురికాగా అతని కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బెస్త ఆంజినేయులు కుటుంబాన్ని సైతం పరామర్శించారు. వారికి రూ.5వేల చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండలం టిడిపి నాయకులు సురేంద్ర, దాబా నాగరాజు, జయరామ్, పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహంకు విరాళం అందజేత

అందరి బందువు - వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బంది కిష్టప్ప

విరాళం అందజేస్తున్న బండి కిష్టప్ప

రాయదుర్గంటౌన్ జూలై 31 (ప్రభాతవార్త

వాల్మీకి సామాజిక వర్గం తోపాటు అన్ని వర్గాల ప్రజలకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు బండి కిష్టప్ప తనకు చేతనైన సహాయం అందిస్తూ అందరిచేత నీరజనాలు అందుకుంటూ అందరి బంధవు, మనసున్న మహరాజుగా పేరొందుతున్నారు. ఆయన ఆదివారం కనేకల్ మండలం అంబావురం గ్రామంలో ఈనెల 14న ప్రతిష్టాపన చేయనున్న మహర్షి వాల్మీకి విగ్రహంకు తమ వంతు సహాయంగా రూ. 10,100 లు విరాళం ఆ గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు శివలింగప్ప, రామాంజినేయులు, రమేష్ ,వన్నూరస్వామి లకు రాయదుర్గం పట్టణంలోని తన నివాసంలో గృహంలో అందజేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా తనను ఆశించి వచ్చిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విరాళాలు అందిస్తున్నారన్నారు. ప్రజలు ఆయనపై అపారమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయాల పునర్నిర్మాణాలు వివిధ సామాజిక వర్గాల వారు వారి గురువులు, మహర్షులు విగ్రహాల ప్రతిష్టాపనకు ఇచ్చే విరాళాలు కాకుండా శుభకార్యాలు, వివాహాలు, కేశఖండనం లాంటి కార్యాలు నిర్వహించుకునే వారు తనను ఆశించి వస్తే వారికి అవసరమైన మాంగల్య సూత్రాలు, వధూవరులకు పెళ్లి దుస్తులు, భోజన సౌకర్యం కల్పిస్తారని ఆయన ద్వారా సాయం పొందిన వారు తెలియజేస్తున్నారు. ఆయన విరాళం అందించిన కార్య క్రమంలో ఆ సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, మిత్రులు గొల్ల లోకేష్, ఉప్పర నాగరాజు లు పాల్గొన్నారు.

సీడ్ సజ్జను కొనుగోలు చేయండి

బొమ్మనహాళ్, జులై 31 ప్రభాతవార్త

సజ్జల కంకు చూపుతున్న రైతు

మండల పరిధిలోని బొల్లలనగుడ్డం, కల్లుహోళ్ల, గోవిందవాడ, దర్గాహొన్నూరు, బండూర్, లింగదహాళ్, ఉద్దేహాళ్, ఉంతకల్లు, కురువహళ్లి రెవెన్యూ గ్రామాల్లో ప్రైవేట్ కంపెనీ వ్యక్తులు సీడ్ సజ్జను సాగు చేయించారు. పంట దిగుబడి చేతికి వచ్చినా వర్షాల కారణంగా సజ్జ గింజలు నల్లబారిపోయిందన్న నెపంతో కంపెనీ యాజమాన్యం కొనుగోలు చేయడం లేదని పంట సాగు చేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండే ఎండలో మార్చి మాసం నుంచి మే మాసం దాకా వర్షాలు లేక బోరు బావుల నీటితో రాత్రి పగలు కష్టపడి పంటలు పండించామని, జూన్, జులై మాసాల్లో వచ్చిన వర్షాల వల్ల కంకులు నల్లబారాయని యాజమాన్యం, ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో రైతులు ఎలా అమ్ముకోవాలో దిక్కు తోచక పొలాల వద్దే నిల్వ ఉంచామన్నారు. ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం ముందుకు రావాలని రైతులు కోరుతున్నారు.

నేడే వజ్రోత్సవ వేడుకలు ప్రణాళికపై అఖిలపక్ష కమిటి భేటి

కుందుర్పి, జులై 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వెలసి 65 సం,పూర్తి కావస్తున్న సందర ్భంగా వజ్రోత్సవ వేడుకలు జరుపడానికి ,ప్రణాళికపై చర్చించడానికి అగష్టు 1వ తేది అఖిలపక్షకమిటితో సమావేశం నిర్వహించడం జరుగుతుందని పాఠశాల హెడ్‌మాస్టర్ నాగరాజు,పేరెంట్సు కమిటి చైర్మన్ లక్ష్మణమూర్తి ప్రకటనద్వారా పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. యావన్మంది అఖిపలపక్షకమిటి సభ్యులు పాల్గొని వజ్రోత్సవ వేడుకలకు సంబందించిన చర్చలు. అనుకూల వాతారణంలో చర్చించి జయప్రదం చెయ్యాలని కోరుచున్నారు.

నేటి నుండి అంగన్‌వాడీల్లో తల్లిపాల వారోత్సవాలు

-ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త

ఆగస్టు 1వ తేదీ (సోమవారం) నుండి అంగన్‌వాడీ కేంద్రాల్లో వారం రోజులపాటు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి తెలిపారు. ఆదివారం సీడీపీఓ విలేఖరులతో మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులతో సమావేశాలు, అవగాహన ర్యాలీలు, గృహాల సందర్శన, బాలింతలను కలవడం, ఆసుపత్రుల సందర్శన, కరపత్రాల పంపిణీ, వ్యాస రచన వక్తృత్వ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

మదరసాను ప్రారంభించిన మున్సిపల్‌చైర్‌పర్సన్

మదరసాను చైర్‌పర్సన్ ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 31 ప్రభాతవార్త

గుత్తి పట్టంలోని 19వవార్డు బీసి కాలనీలో ఆదివారం మదరసా ఏ ఇస్లామియా సుహ్రావర్దియా మదరసాను మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ముస్లింలకు వసతి కల్పించడంతో పాటు విద్యాబోధన చేయడం పట్ల ఆమె నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా 23వవార్డు పరిధిలోని చెర్లోపల్లిలో కొల్లాపురమ్మ అమ్మవారి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీరాణి, రమేష్‌రెడ్డి, మహబూబ్‌బాష, షఫీ, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

బడుల విలీనం జిఒను రద్దు చేయాలి

- పిడిఎఫ్ ఎంఎల్‌సిలు

ఎంఎల్‌సిలు పాదయాత్ర చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 31 ప్రభాతవార్త

విద్యార్థులను బడులకు దూరం చేసే రీతిన ప్రభుత్వం జారీ చేసిన బడుల విలీనం జిఒ రద్దు చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సిలు బాలసుబ్రమణ్యం, లక్ష్మణరావు, శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరరావు, షేక్‌సాబ్‌జీలు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నుండి పెనుకొండ వరకు చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం గుత్తికి చేరింది. ఈ సందర్భంగా యాత్ర బృందానికి జెవివి, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక దాసరికాలనీలో వున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభి ప్రాయాలు సేకరించారు. బడి విలీనం పేరిట విద్యార్థులను దూర ప్రాంతాలకు పంపడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి డాక్టర్ గేయానంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పరమేష్, నారాయణస్వామి, రఫి, సుధాకర్‌యాదవ్, రేణుకమ్మ, కవిత, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రాకెట్ల, ఉరవకొండల్లో విరబూసిన బ్రహ్మకమలాలు

-ఒక ఇంట్లో 23, మరొక ఇంట్లో 15 కమలాలు విరబూసిన వైనం

రాకెట్లలో బ్రహ్మకమలాలకు పూజలు చేస్తున్న దృశ్యం, ఉరవకొండలో విరబూసిన బ్రహ్మకమలాలు

ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల, ఉరవకొండల్లో పదుల సంఖ్యలో బ్రహ్మకమలాలు వి

ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ మాజీ చైర్మన్‌కు సత్కారం

అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని పాతూరులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ నూతన బ్లడ్‌బ్యాంక్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ డిఎంహెచ్‌ఓ ఆఫీసు ఆవరణలో 29-07-22న ప్రారంభించిన విషయం విధితమే. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని అనంతకు విచ్చేసిన ఆదరణ గ్రూప్ చైర్మన్, ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ మాజీ చైర్మన్ ఎన్.రామకృష్ణ ప్రముఖులు ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. బ్లడ్ బ్యాంక్ అనంత పురంకి రావడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్, ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎస్.నాగలక్ష్మిలు సేవా పత్రం, అవార్డుతో సత్కరిం చారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ చైర్మన్‌లు కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, సిడబ్లూ సీ చైర్మన్ మేడా రామలక్ష్మి, ఓఎస్‌డి డా.లక్ష్మన ప్రసాద్‌లు ఈ సన్మా నంలో పాల్గొన్నారు. ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డా.వై. రామసుబ్బయ్యలు ఆయన సేవలను కొనియాడారు. అంతేకా కుండా ఆర్‌టిడి మాజీ చైర్మన్ రాచెల్ చటర్జి, ఐఆర్‌సిఎస్ హెడ్ క్వార్టర్స్ గుంటూరు వారి గట్టి పట్టుదల, మంచి సంకల్పం ఈ నూతన బ్లడ్‌బ్యాంక్ కావాల్సిన ల్యాండ్‌కు, రూ.160 లక్షలు ఆర్‌ఇసి నిధులు రావడానికి కారణం కాగా, అప్పటి కలెక్టర్స్ కోనా శశిధర్, వీరపాండియన్, జాయింట్ కలెక్టర్ ఢిల్లీ రావులు సహకారం అందించారు.

బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఎన్.రామకృష్ణను సత్కరిస్తున్న దృశ్యం

రైతు మద్దతు ధరకు చట్టం తేవాలి

- ఏపి రైతు సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్

రాప్తాడు, జూలై 31 (ప్రభాతవార్త) ఢిల్లీ రైతాంగ ఉద్యమం ఫలితంగా కేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగిం చినందుకు కేంద్ర ప్రభుత్వ విద్రోహ దినం జరపాలని సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్తగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏపి రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతాంగానికి మోడీ ప్రభుత్వం ఇచ్చన హామీలు అమలు చేయాలని, రైతుల వ్యవసాయాన్ని కాపాడాలంటూ నినాదా లు చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ మద్దతు ధరలు గ్యారెంటి చట్టటం తీసువస్తామని, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు నుంచి వ్యవసాయాన్ని మినహాయిస్తామని, లకింపూర్ ఖేరి ఘటనలో దోషులను కఠినంగా శిక్షిస్తామని కేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తుంగలోకి తొక్కిందని విమర్శించారు. మద్ద తు ధరలు గ్యారెంటి చట్టం తీసుకోచ్చే వరకు పోరాటాం చేస్తామని హెచ్చరి ంచారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయ కుంటే రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోతులయ్య, నాయకులు చెన్నాై ండ్డి, కదిరప్ప, హరిప్రసాద్, లింగరాజు, హోన్నూ రస్వామి బాలక్రిష్ణ, ఉదయ్ కుళ్లాయప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఏపి రైతు సంఘం నాయకులు

మదపూర్వకంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి : వైసీపీ ఎమె ల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి రాప్తాడు నియోజకవర్గం ఎమెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

ఐకమత్యంగా కలిసి మోహరం వేడుకలు జరుపుకోవాలి

ఓబుళదేవరచెరువు, జూలై 31, ప్రభాతవార్త : హిందూ ముస్లిం సోదరులు ఐకమత్య ంగా కలిసి మొహరం వేడుకలు జరుపుకోవాలని ఎస్సై గోపి పిలుపు నిచ్చారు. మెహరం పండుగను పురస్క రించుకుని మాల్లాపల్లి, టి కుంట్లపల్లి గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఏమాత్రం భంగం కలగ కుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో పండుగ సమయంలో నాటుసారా, కర్నాటక మద్యం, కల్తీ మద్యా న్ని తాగి వేడుకల్లో పాల్గొ నరాదన్నారు. అంతేకాక ఎవరైనా నాటుసారా, కర్నాటక మద్యంగాని విక్రయిస్తే ఉక్కుపాదం మోపుతామన్నారు. గ్రామాల్లో పండుగ సమయంలో మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించినా ఇతర అసాంఘిక కలాపాలకు పాల్పడినా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎస్సై గోపి హెచ్చరించారు.

గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న ఎస్సై

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సీఈసీ సభ్యులు పూల

వధూవరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి

తలుపుల, జులై 31 ప్రభాతవార్తః

మండలపరిదిలోని పులిగిండ్ల పల్లి పంచాయితీలో గల రాజు నోలపల్లి నందు యోగాంజి నేయు లు కుమారుడు హరీష్ వివాహ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసు లురెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదిం చారు.నూతన వధూ వరులు నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యా లతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.అనంతరం యనమలదొడ్డివారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఏటి గంగమ్మగుడి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ శంకర వీరప్ర సాద్,ఉత్తారెడ్డి,సర్పంచ్ కొండారెడ్డి, బావాజి, వైద్యుడు శ్రీదర్‌రెడ్డి, జయ చంద్రారెడ్డి, శ్రీశైలం రమణ రోసిరెడ్డి,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు కర్తవ్యనిష్టతో విధులు నిర్వర్తించాలి

- కేయూడబ్ల్యూజే అధ్యక్షుడు శివానంద్‌తగడూరు

బళ్లారి, జూలై31, ప్రభాతవార్త ; పాత్రికేయులు కర్తవ్యనిష్టతో విధులు నిర్వర్తించినప్పుడే ఆ వృత్తికి గౌరవం తీసుకొచ్చినట్లవుతుందని, బాధ్యతగా వ్యవహరించని పాత్రికేయులు తక్షణమే పాత్రికేయ వృత్తి నుంచి బయటకు వెళ్లిపోవచ్చని కర్ణాటక రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శివానంద్‌తగడూరు అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో పత్రికాభవన్‌లో జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసిన జాతీయ పత్రికా దినో త్సవం ఆచరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సమాజానికి స్పం దించి పనిచేసే పాత్రికేయులకు ప్రజలు ఇచ్చే గౌరవమే పెద్ద అవార్డు ఇచ్చి నట్లేనని, పాత్రికేయులు సమాజం ముఖిగా పని చేయాలని పిలుపుని చ్చారు. 1932 నుంచి కర్ణాటక వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పాటు అయ్యిందని, నాటి నుంచి నేటివరకు సంఘం ప్రజలకు, ప్రభుత్వానికి వారది లా పనిచే స్తూ సమాజపు గౌరవ ఘనతలకు విఘాతం కలగకుండా కార్యం నిర్వహి స్తున్న ఏకైక సంఘంగా ఉన్నదని పేర్కొన్నారు. మైసూరు మహారాజ్ నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ అందజేసిన రూ.500 విరాళంతో కర్ణాటక వర్కి ంగ్ జర్నలిస్టుల సంఘం ప్రారంభమయ్యిందని, నేడు ఈ సంఘం రాష్ట్ర మంతటా విస్తరించి రెవెన్యూ విభాగాలస్థాయికి చేరుకుందని, ఉత్తమరీతిలో పాత్రికేయుల బలగాన్ని కలిగి సమాజం అభివృద్ధికి శక్తివంచన లేకుండా తమదైన పాత్ర పోషిస్తున్నారని తెలిపిన ఆయన, నాన్ వర్కింగ్ జర్నలిస్టులు ఎవరైనా ఉంటే వారిని ఆయా జిల్లాల పదాధికారులు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. కోవిడ్‌కు గురై మృతిచెందిన పా త్రికేయుల కుటుం బాలకు రూ.5 లక్షలు పరిహారం సంఘం తరపున అందజేసినట్లు కార్యక్రమ ంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్‌కెరెగోడు తెలిపారు. అంతేగాకుండా ప్రభుత్వం నుంచి రూ.56 కోట్లు ప్రభుత్వ ప్రకటనల పెండింగ్ బిల్లులను ఆయా పత్రికలకు విడుదల చేయించడంలో తాము శ్రమించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే దినపత్రికల పాత్రికేయులకు ఉచిత బస్‌పా సు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డు లు పంపిణీ చేయ డంలాంటి కార్యక్రమాలు సం ఘం చేపట్టి నట్లు, అక్రిడేషన్ కార్డులు పంపిణీచేసే నియమాన్ని మార్చేందుకు కూడా ప్రయత్ని స్తున్నట్లు తెలి పిన ఆయన, 60 యేళ్ల పూర్తి అయిన పాత్రికే యులకు ప్రభుత్వ ం నుంచి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ ఎం.రాజేశ్వరి నగరంలో పాత్రికేయులకు నివేషణ స్థలాలు కల్పించే విషయమై అనేక రోజులుగా సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తున్నదని, త్వరలోనే పాత్రికే యులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో పాత్రికేయుడు హెచ్ఎం మహేంద్రకుమార్‌కే హెచ్ఎం అక్షతను ద్వితీయ పీయూసీలో డిస్టిక్షన్‌లో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ర్యాంకు పొందిన నేపథ్యంలో సత్కరించి గౌరవించారు. సంఘం జిల్లా అధ్యక్షులు యాళ్ళి వలీబాషా అధ్యక్షత వహించారు. వేదికపై తుంగభద్ర రైతు సంఘం అధ క్షుడు దరూరు పురుషోత్తంగౌడ, కార్పొరేటర్లు రామాంజనే యులు, పి.గాదెప్ప, మించు శ్రీనివాసులు, వార్తాధికారి బి.కె.రామలింగప్ప, సంఘం రాష్ట్ర కార్యవర్గసమితి సభ్యుడు ఎన్.వీరభద్రగౌడ, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు. పాత్రికేయుడు హిమామ్‌ఒడేకార్ నిర్వహించారు. సంఘం పదాధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

పత్రికాదినోత్సవం ఆచరణ కార్యక్ర మంలో ప్రసంగిస్తున్న కర్ణాటక రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శివానంద్‌తగడూరు

జాలిహాల్‌లో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

హాజరైన రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర

బళ్లారి, జూలై31, ప్రభాత వార్త ; తాలుకాలోని జాలి హాల్ గ్రామంలో మహర్షి వాలీ మ్కి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర ఈ కా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో గ్రామంలో భారీ ఊరేగింపు జరిగింది. ఎమ్మె ల్యే నాగేంద్ర మాట్లాడుతూ ఎన్నో రోజులుగా గ్రామంలో శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించాల్సి ఉన్నదని, అది ఇన్ని రోజులకు గ్రామస్తుల కళ నెరవేరిందని, తనకెంతో సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. జగత్తుకి ధర్మపాలనతో రామరాజ్యం ఎలా ఉన్నదో చాటిచెప్పిన మహాపురు షుడని, కు ల, జాతి, మతాలకు ఎవరూ పరిమితంకాదని తెలిపిన మహా మనిషి అని, ఆయన తత్వ సిద్ధాంతాలు సమాజంలో ప్రతిఒక్కరు పాటించాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంలో గ్రామ పంచాయతీ సభ్యుడు గవిసిద్ద, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపన్నగౌడ, రాజశేఖర్‌రెడ్డి, శ్రీధర్, మల్లికా ర్జునగౌడ, గోనాళ్ నాగభూషణ్‌గౌడ, లోకరెడ్డి, నాగరాజ్, గోవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చినుకుపడితే చాలు పవర్ కట్టే

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

అమడగూరు, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో చినుకు పడితే చాలు ట్రాన్స్‌కో అధికారులు పవర్ కట్ చేస్తున్నారు. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపో తుండడంతో ఆయా పంచాయతీల్లోని విద్యుత్ వినియో గదారులు లబోదిబోమంటున్నారు. శనివారం చిన్నపాటి వర్షానికే మండలంలోని తుమ్మల, గుండువారిపల్లి, తదితర పంచాయతీల్లో ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో రాత్రంతా విదు ్యత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. భారీగా వర్షం కురిసినప్పుడు విద్యుత్‌లైన్లకు సమస్య వస్తుందని విద్యుత్ సరఫరా నిలిపివేస్తే పర్వాలేదు కానీ చిన్న చినుకు పడితే చాలు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడం సరైన పద్ధతి కాదని ఇలాంటివి మానుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.

రోడ్డుకు అడ్డంగా విద్యుత్ స్తంభం

అమడగూరు, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో కోటర్స్‌లో మంజుల చౌడప్ప ఇంటి ముందు ప్రధాన రహదారిలో విద్యుత్ స్త ంభం అడ్డుగా వుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు పశువులకు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా వుందని గ్రామస్తులు పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపానపోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా వున్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు మధ్యన వున్న విద్యుత్ స్తంభం →

నిరుపేద వికలాంగుని కుటుంబానికి ఆర్థిక సాయం

తాడిపత్రిటౌన్, జూలై 31 ప్రభాతవార్త

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కొలిమి గుండ్ల మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన వికలాంగుడు రామదాసు కుటుం బానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు రెండు బస్తా లు, ఇంటికి కావాల్సిన నిత్యా వసరసరుకులు అందచేశా రు. ఈ సందర్భంగా రామ దాసు గత కొంతకా లంగా అనారోగ్యంతో బాధుడుతూ మంచానికి పరిమి తం కావడంతో కుటుం బం దిక్కుతోచని స్థితిలో వుండడాన్ని సోషియల్ మీడియా ద్వారా తెలుసు కున్న నేషనల్ హ్యూ మన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి నేషనల్ హ్యూ మన్‌రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నల్లాని రమేష్‌నాయుడుకు తీసుకరా వడంతో ఉమ్మడి గురు ప్రసాద్‌రెడ్డి కుమారుడు జన్మదినం పురస్క రించుకుని 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అగ్గిరప్ప, రాష్ట్ర అబ్జ ర్వర్ చామల విశ్వ నాథరెడ్డి, రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర కో ఆర్డినేటర్ రామేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఆది నారాయ ణరెడ్డి, రామకేశవ, ముద్దా అజయ్, హరి, శివ, కామిరెడ్డి హనుమంతరెడ్డి, కనుము క్కల లక్ష్మినారాయణ, అఖిల్‌కుమార్‌రెడ్డి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

నేటి నుండి ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు

యల్లనూరు, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని కోదుమూర్తి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం నుండి మూడు రోజుల పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం గంగానయనం, గోపూజ, స్వస్తివాచనం, పం చగవ్యం, రక్షాబంధనం, కలశస్థాపన, యాగశాల ప్రవేశం, అంకురారో పణం, గణపతిహోమం, దీక్షాహోమం, మహామంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మంగళవారం ప్రాతఃకాలపూజ, మహానా రాయణహోమం, ధ్వజానికి, స్వామికి పంచామృతాభిషేకం, మహాస్నపనం, జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, శయ్యాధివాసం, తీర్థప్రసాద వినియోగం, బుధవారం ప్రాతఃకాలపూజ, యంత్రప్రతిష్ఠ, ధ్వజప్రతిష్ఠ, కుంభబలి, మహాపూర్ణాహుతి, అలంకారం, జ్వాలాదర్శనం, సంప్రోక్షణ, నీరా జనం, ఆశీర్వచనం తదితర పూజా కార్యక్రమాలను అర్చకం లక్ష్మీప్ర సాద్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇదే రోజు రాత్రి సాసువుల చెన్నమ్మ కథ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. అధిక సంఖ్యలు భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామికృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలియచేశారు.

లిఫ్ట్ ఇచ్చాడు - విద్యార్థి ప్రాణం పోయింది

యాడికి, జూలై 31 ప్రభాతవార్త

స్వగ్రామానికి నడుచుకుంటూ వస్తున్న పిల్లలకు ఆటోలో లిఫ్ట్ ఇచ్చినందుకు ఓ పిల్లాడు ప్రమాద వశాత్తు జారి కిందపడడంతో ప్రాణా లు కోల్పోయిన సంఘటన మండలం లోని రామన్నగుడిసెలులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామన్న గుడిసెలు కు చెందిన గ్రామస్తులు వర్షం కోసం పూజలు చేయాలని తలంచారు. దీంతో గ్రామంలోని పిల్లలు కూడా కప్ప పూజకు సన్నద్ధం అయ్యారు. దీంతో పిల్లలంతా కలిసి పక్కన వున్న పై గుడిసెలుకు ఆదివారం వెళ్లారు. గ్రామంలో బియ్యం, బేడలు, తదితర వస్తు సామాగ్రిని సేకరించి తిరుగు ప్రయాణం చేపట్టారు. అయితే మార్గమధ్యంలో చాకలి తన ఆటోలో వస్తుండగా పిల్లలు లిఫ్ట్ అడగడంతో ఎక్కించుకున్నాడు. ఆటో వెళుతుండగా సుదర్శన్ (7) అనే బాలుడు అదుపు తప్పి కిందపడగా ఆటో వెనుక చక్రం బాలుని మీద వెళ్లింది. తీవ్ర గాయాలతో బాలుడు మృతి చెందాడు. తల్లిదండ్రులు రామాంజినేయులు పిల్లాడి మృతిని జీర్ణించుకోలేక పోయారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతి చెందిన సుదర్శన్

ఘనంగా నవగ్రహాలు, ధ్వజస్తంభప్రతిష్ఠ

అమ్మవారిని అలంకరించిన దృశ్యం

ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించిన దృశ్యం

యాడికి, జూలై 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొండమీద వెలసిన శ్రీవిజయాంబిక సమేత భైరవలి ంగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా నవగ్రహాలు, ధ్వజస్తం భప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇందులో భాగంగా ప్రాతఃకాలపూజ, యంత్రప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ, ప్రతిష్ఠహోమము, ప్రాణప్రతిష్ఠ, మంగళ హారతి, కలశమార్జన, కంకణవిసర్జన, ప్రసాద వితరణ తదితర ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారు, అమ్మ వారు, నవగ్రహాలను దర్శించుకున్నారు. హాజరైన వారికి ఆలయ నిర్వా హకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు

ఎమ్మెల్యేను సన్మానించిన నూతన కమిటీ సభ్యులు

కదిరి, జూలై 31, ప్రభాతవార్త : కదిరి మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా పట్టణానికి చెందిన 6 మంది ముస్లిం మైనార్టీ సభ్య లను ఏర్పాటు చేస్తూ వెలగపూడి మైనార్టీ కార్యాలయం అమరావతి నుండి ఉత్తర్వులు జారీ అయ్యా యి. ఇందులో భాగంగా వారి నియామకాన్ని ఆమోదిస్తూ సత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భ ంలో కదిరి పట్టణానికి చెందిన వహిదాబాను, కోలార్ అమీర్‌బాష, సయ్యద్ అమీనుల్లా, తుమ్మల ఇమ్రాన్, యూసుఫ్‌అలీఖాన్, షామీర్‌బా షలను నియ మించారు. వీరు రెండు సంవత్సరాల పాటు ఉర్దూ అకాడమీ, షాదీఖానా, ఇతర మైనార్టీ సంక్షేమ పథకాలను అందచేసేందుకు సందానకర్త లుగా వ్యవహరించ నున్నారు. కాగా తమకు ఈ పదవులు కల్పించినందుకు ఆదివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఎడ్లబండ్లతో రైతుల నిరసన

ఎమ్మెల్యే నివాసం ఎదుట ఎడ్లబండ్లతో నిరసన తెలుపుతున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, జులై 31, ప్రభాతవార్త

ఇసుక తోలుకొని జీవనం సాగిస్తున్న తమను అధికారులు అడ్డుకుంటున్నారని రైతులు ఎడ్లబండ్లతో నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నివాసం ఎదుట బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి గ్రామ రైతులు ఎడ్లబండ్లు నిలిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిత్రావతి నదిలో కోట్లాది రూపాయలు విలువ చేసే ఇసుకను బడాబాబులు అక్రమంగా కర్ణాటక రాష్ట్రంకు తరలిస్తున్నారని, వారిని ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాము కుటుంబాన్ని పోషించుకోవడానికి ఎడ్లబండ్లతో ఇసుక తోలుకుంటుంటే అధికారులు మా పొట్టను కొడుతున్నారన్నారు. ఎమ్మెల్యే ఊర్లో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. మీరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటారని వారు హామీ ఇవ్వడంతో రైతులు వెనుదిరిగి వెళ్ళారు.

యువత సమస్యల పరిష్కార వేదిక

'యువ సంఘర్షణ యాత్ర'

- అక్టోబర్ 2 నుండి 21 వరకూ రాయలసీమలో పర్యటన

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిజెవైఎం నాయకులు

ధర్మవరం టౌన్, జూలై 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా యువ సంఘర్షణ యాత్ర(బైక్‌ర్యాలి)ను నిర్వహించనున్నట్లు బిజెవైఎం నాయకులు తెలిపారు. అక్టోబర్ 2 నుండి 21 వరకూ ఈ యాత్ర రాయలసీమలో ఉంటుందని ఆయన తెలిపారు. ఆదివారం గోనుగుంట్ల సూర్యనారాయణ వ్యక్తిగత కార్యాలయంలో యువమోర్చ నాయకులు పోష్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెవైఎం, బిజెపియువమోర్చ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత పలు సమస్యలు ఎదుర్కొంటోందని, వాటి పరిష్కారానికి అవ గాహన కల్పించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అనాలో చిత విధానాలవల్ల యువతకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. యువశక్తి పక్క దారిపడుతోందని, దీంతో రాష్ట్ర ప్రగతి కుంటుపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో యువతకు తోడుగా ఉంటామని వారు తెలిపారు. ఈ యాత్రను రాష్ట్రంలో నాలుగు జోన్లుగా విభజించామన్నారు. రాయలసీమ జోన్‌లో తిరుపతి కేంద్రంగా ఆగస్టు 2న ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. తిరుపతి, కడప, తాడిపత్రి మీదుగా 7వ తేదీన సత్యసాయి జిల్లా కదిరిలోకి ప్రవేశిస్తుందన్నారు. పుట్టపర్తి, హిందూపురం, మడకశిర, పెనుకొండ, ధర్మవరం, రాప్తాడు, మీదుగా అనంతపురంలోకి ప్రవేసిస్తుందని తెలిపారు. అనంతపురం నుండి గుత్తి, డోన్ మీదుగా కర్నూలుకు చేరుకున్న ఈ యాత్ర అక్కడ జరిగే భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం ఈ నెల 21న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభకు 50వేల మంది యువతీయువకులు హాజరుఅవుతారన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర యువజన సర్వీసుల శాఖ మంత్రి అరుణ్‌ఠాకూర్ హాజరవుతారని తెలిపారు. యువత పడుతున్న ఇబ్బందులతో పాటు యువతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. యువతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వారు వాపో యారు. రాజకీయంగా ఎదిగే యువతపై పాలకులు దాడులు నిర్వహిస్తున్నారని, ఇటీవల ధర్మవరంలో ప్రెస్‌మీట్ నిర్వహించేందుకు ప్రెస్‌క్లబ్‌కు వచ్చిన బిజెపి యువకులపై వైసిపి నాయకులు దాడులు చేయించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇక్కడ అరాచక

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం-మంత్రి ఉషశ్రీచరణ్

గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం, జూలై 31 ప్రభాతవార్త

జుప్రతి ఇంటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ ద్వారా వాలంటీర్లను నియమించి ఉషోదయాన్నే ఇంటి గుమ్మం వద్దకే అందించే ఏర్పాటు చేసిందని మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా అదివారం ఉదయం 6వ వార్డు సచి వాలయం పరిధిలోని కమ్మాన్‌చెట్ల వీధిలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో అ ఇంటికి అందించిన పథకాల వివరాలతో ముద్రించిన పుస్తకాలను అందిస్తూ అ పథకాలు అందనదీ, లేనిదీ విచారిస్తూనే రానున్న ఎన్నికల్లో ఎవరికీ ఓటు వేస్తారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్ అంటూ గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌తో చంద్రమ్మతో పాటు మున్సిపల్ వైఎస్ చైర్మన్ జయం ఫణీంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, తిరుమల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై విహరించిన వీరభద్రుడు

- భక్తిశ్రద్ధలతో రుద్ర, మృత్యుంజయ హోమాలు

ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త

శేషవాహనంపై కొలువైన శ్రీ వీరభద్రుడు

విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంవద్దగల వెలసిన శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం శ్రావణ మాసం తదియ ఆదివారం రాత్రి స్వామి వారు శేషవాహనంపై విహ రించారు. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ భద్రకాళీ అమ్మ వార్ల ఉత్స వమూర్తులను శోభాయమానంగా తీర్చి దిద్దిన శేషవాహనంపై కొలు వుదీర్చి మేళ తాళాలు మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా ఉత్సవాన్ని నిర్వహిం చారు. ఉదయం సుప్రభాతం మోదలు శ్రీ వీరభద్ర స్వామి వారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నవ గ్రహ, వాస్తు, మృత్యుంజయ హోమాలు, హారతి, మంత్ర పుష్పం కా ర్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. సాయంత్రం పునః పూజ, ఆవాహి త మంటప దేవతా హోమాలు, రుద్రహోమం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమ ంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మెన్ డి.బసవరాజు, ఉత్సవ దాతలు కర్నాటక రాష్ట్రానికి చెందిన కె.వీరప్ర తాప్, కె.శశీకళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నా రు. కాగా ఉత్సవాల్లో భాగంగా సోమవారం మయూర వాహన సేవ కొనసాగనుంది.

రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితను కలిసిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

-పలు విషయాలను చర్చించిన ఇరువురు నేతలు

ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

మంత్రికు బొకే అంది స్తున్న మాజీ ఎమ్మెల్యే

రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితను ఆదివారం ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్చాలు అందించారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికిగాను మంత్రి జిల్లా కు విచ్చేయగా అనంతపురంలో కలిసిన ఇరువురు నేతలు పలు అంశాలపై కొద్ది చర్చించారు.

బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌ను ఉరవకొండ రూరల్ సర్కిల్‌లో కలపండి

- సత్ప్రవర్తనతో ఉన్నవారి రౌడీషీట్లను తొలగించండి

- డీజీపీ రాజేంద్రనాథరెడ్డిను కోరిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ,

జూలై 31 ప్రభాతవార్త

రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథరెడ్డితో మాట్లాడుతున్న వై.విశ్వేశ్వరరెడ్డి

కళ్యాణదుర్గం సర్కిల్ లోవున్న ఉరవకొండ నియోజక వర్గంలోని బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌ను ఉరవకొండ రూరల్ సర్కిల్‌లోకి చేర్చాలని రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథరెడ్డిను ఉరవ కొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి కోరారు. జిల్లా కేంద్రం అనం తపురానికి వచ్చిన డీజీపీను ఆదివారం ఆయన కలిసారు. జిల్లాల పున ర్ వ్యవస్థీకరణలో భాగంగా ప్రస్తుతం ఉరవకొండ రూరల్ సర్కిల్‌లో విడపనకల్లు, పాల్తూరు, వజ్రకరూరు, కూడేరు పోలీస్ స్టేషన్లు ఉన్నాయని బెలుగుప్ప స్టేషన్‌ను ఉరవకొండ రూరల్ సర్కిల్‌లోకి మార్చ డంవల్ల ప్రజల కు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ప్రజా జీవితంలో సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్న రౌడీషీటర్లను హైకోర్టు తీర్పు అనుసరించి ఎత్తివేయాలని కోరారు.

మిద్దె చిన్నపుల్లారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో గడపగడపకు మొక్కల పంపిణీ

మొక్కలు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని కావేటిసముద్రం గ్రామానికి చెందిన ప్ర ముఖ పారిశ్రామి కవేత్త మిద్దె శ్రీరామిరెడ్డి తండ్రి కీ॥శే॥ మిద్దె చిన్నపుల్లారెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో గడప గడపకు మొక్కలు నాటే కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగ ంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామస్తులకు ఇంటింటికి ఒక మొక్కను అందచేసి మొక్కను సంరక్షించేందుకు ఒక్కొక్క మొక్కకు 400 రూపాయల చొప్పున అందచేశారు. ఈ సందర్భంగా శ్రీరామిరెడ్డి మాట్లాడు తూ తన తండ్రి గుర్తుగా బంగ్లాదేశ్ నుండి తెల్లనేరేడే మొక్కలను తెప్పించి గడప గడ పకు అందచేయడం జరిగిందన్నారు. దాదాపుగా 20 సంవత్స రాల నుండి తన వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నా మని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మార్కెట్ యార్డుచైర్మన్ ఎంఎ రంగారెడ్డి, సజ్జలదిన్నె రాజు, మురళి, మిద్దె సంజీవ రెడ్డి, మిద్దె రామకృ ష్ణారెడ్డి, మిద్దె రామ్మోహన్‌రెడ్డి, మిద్దె హనుమంతరెడ్డి, రామాంజినేయులు, వైకాపా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్

లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను అందజేస్తున్న ఎంపి గోరంట్ల మాధవ్

అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో

అనంతపుంర జిల్లాలో పలు వురికి మంజూరైన ముఖ్య మంత్రి సిఎంఆర్ఎఫ్ చెక్కుల ను హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ లబ్దిదారులకు అందజే శారు. అనంతపురం నగరంలో ఎంపి నివాసంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా బాధి తులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసు కోవచ్చునని ఈ సందర్భంగా ఎంపి గోరంట్ల మాధవ్ సూచించారు. ముఖ్యమంత్రి సహా యనిధి పొందిన లబ్దిదారుల వివరాలు పి.వేణి రూ .1,30000, ఎం.శ్రీని వాస్‌ప్రసాద్ 100000, గొంది పల్లి నాగమ్మ 70వేలు, బి.దాక్షయ్యశ్రీ 50వేలు, కె.థామస్ అవినాష్ 12వేలు, మొత్తం 5 మంది లబ్ది దారులకు గాను 3,62,000 రూపాయలకు సంబ ంధించిన చెక్కులను హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ చేతులు మీదుగా పంపిణీ చేశారు.

సాయి ట్రస్ట్ చేవలు అభినందనీయం

సాయి ట్రస్ట్ విజయసాయి కుమార్‌ను శాలువాతో సత్కరిస్తున్న హీరో సుమన్

అనంతపురం సిటి, జూలై 31 (ప్రభాతవార్త)

ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ ఎంతో బిజీగా జీవిస్తూ పక్కవాడి గురించి ఆలోచించ లేని పరిస్థితులు ఉన్న ఈ తరుణంలో నిరంతరం సమాజ సేవ చేస్తూ ఎంతో మందికి ఆద ర్శంగా నిలుస్తున్న సాయి ట్రస్ట్ సేవలు అభినం దనీయ మని వెండి తెర హీరో సుమర్ అన్నా రు. ఆదివారం అనంత పురం నగరంలోని మాసీనేని గ్రాంట్ హోటల్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు సమాజంలో పర్యావరణం, విద్య, ఉపాధి అవకాశాలు, ఇలా ఒక్కొక్క అంశం మీద పని చేస్తుంటాయని కానీ సాయి ట్రస్ట్ మానవత్తం, నైతిక విలువలతో పత్రి నిత్యం ఎంతో మందికి ఆకలి తీరుస్తూ.. ఎంతో మందికి వైద్య ఖర్చులు భారించుకోలని వారికి వైద్యం అందిస్తూ ముఖ్యంగా అనాథలను అక్కున చేర్చుకుని వారికి ఆత్మబ ంధువులుగా భావిస్తూ అంతిమ సంస్కారాలు నిర్వహిస్తూ, నేత్రదానం ద్వారా ఎంతో మందికి కంటి చూపును ప్రసాదిస్తూ, ఇలా ఎన్నో రంగాలలో పని చేస్తూ సేవకే జీవితం అంకితం చేస్తున్న విజయసాయి కుమార్ ఎంతో మందికి ఆదర్శ మని ఈ సేవ కార్యక్రమాలు నాకు ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని కలిగిం చాయ ని సాయి ట్రస్ట్ నిర్వహిస్తున్న నేతద్రానానికి, ఆకలి తీర్చే కార్యక్ర మాలకు సమాజంలో సాటి మనిషిగా ఒక హీరోగా వారి కార్య క్రమా లను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రచార కర్తగా ఉంటానని అందుకు సంబం ధించిన సందేశాన్ని ప్రజల్లోకి పంపడానికి సామాజిక బాధ్యతగా కృషి చేస్తానని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి, సాయి ట్రస్ట్ సోషల్ మీడియేటర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ క్రికెట్ టోర్నీ ముగింపు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

క్రీడాకారులకు షీల్డ్ బహుకరిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, జూలై 31, ప్రభాతవార్త : కదిరి మండలంలోని మల్లయ్యగారి పల్లిలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ టోర్నమెంట్‌లో బాగంగా ఆదివారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముగింపు సభలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన చెర్లోపల్లి జట్టుకు రూ.25016 రన్నర్‌గా గెలిచిన మల్లయ్యగారిపల్లి జెట్టుకు రూ.15116లతోపాటు ట్రోఫీలను ఇరుజట్లుకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును సోముకు, బెస్ట్ బౌలర్ అవార్డును లోకేష్‌కు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక వికాసానికి తోడ్పాటును అందిస్తా యన్నారు. యువత విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారిస్తే ఉన్నత శిఖరా లకు చేరుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు శుభలేఖ విశ్వనాథ్, మణికంఠనాయక్, ఎస్టీసెల్ క్రిషా ్ణనాయక్; వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ బసంత్

గ్రూప్ ఫోర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

కదిరి, జూలై 31, ప్రభాతవార్త : కదిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎమ్‌జేఎల్, బ్లూమూన్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఎపిపిఎస్సీ గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను ఆదివారం సత్యసాయి జిలా ్ల కలెక్టర్ బసంత్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు వసతి సౌకర్యాలపై ఇన్విజిలేటర్‌లను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

కనగానపల్లి మండల కేంద్రంలో వైసీపీ కోలుకోలేని దెబ్బ

- కీలకమైన కురుబలు టీడీపీలోకిచేరిక.. సభ్యత్వ నమోదు - సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత - దశాబ్దాలుగా కాంగ్రెస్, వైసీపీతోనే ఉన్న కురుబలు - వైసీపీ నేతల విధానాలతో విసిరిగిపోయి టీడీపీలోకి చేరినట్లు ప్రకటన

టీడీపీలో చేరుతున్న కురుబలకు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, జులై 31 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి మండల కేంద్రంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ ఫార్టీ అలాగే వైఎస్ఆర్ సిపితోనే నడిచిన కురుబలు తెలుగు దేశం పార్టీలోకి చేరా రు. కనగానపల్లిలో కొందరు కురుబ నేతలకు రాజకీ యం గా చాలా బలమైన నేతలుగా గుర్తింపు ఉంది. అయితే వా రు మొదటి నుంచి కాంగ్రెస్ వాదులుగా ఉండేవారు. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతల తీరుతో విసిగి పోయి వారు తెలుగు దేశం పార్టీలో చేరారు. రామగిరి మండల వెంకటాపురం వచ్చి మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నేతలందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరి వారి వివరాలు ఒక్కసారి చూస్తే నెంబర్ పెదయ్యగారి బీరప్ప, నెంబర్ పెదయ్యగారి శ్రీనివాసులు, యర్ర అక్కులన్న గారి జయప్ప, బంగారు కిష్ట ప్ప, పూజారి శివ, గవ్వల పెద్దన్న, టెలిఫోన్ కొండప్ప, వలిగొండ లక్ష్మినారా యణతోపాటు కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు. త్వరలో ఇదే కనగానపల్లి మండలంలో సుమారు వంద కుటుంబాల వరకు కీలకంగా ఉన్న కరుబలు పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. తాము మొదటి నుంచి కాంగ్రెస్, వైసీపీలో ఉన్నప్పటికీ ఇటీవల ఆ పార్టీ నేతల తీరుతో విసిగి పోయామని, అదే సమయంలో పరిటాల కుటుంబంతోనే నియోజకవర్గ, మా ప్రాంతానికి మంచి జరుగుతుందన్న నమ్మకంతోనే టీడీపీలో చేరినట్లు చెప్పారు. ఇక నుంచి తమ ప్రయాణం పరిటాల కుటుంబంతోనే ఉంటుందని స్పష్ట ం చేశారు. పార్టీలోకి చేరిన వారంతా సభ్యత్వ నమోదు కూడా తీసుకు న్నా రు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. పార్టీలోకి కొత్తగా వచ్చా మన్న భావన పెట్టుకోవద్దని, మనమంతా ఒక కుటుంబాల సభ్యుల్లాగా ఉం డి తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకుని రావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీకు ఎట్టి పరిస్థితుల్లో ప్రాధాన్యం తగ్గకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. వైసీపీ నేతల విధానాల వల్ల చాలా మంది ఇప్పటికే టీడీపీలో చేరారని, రానున్న రోజుల్లో ఈ చేరి కలు ఇంకా ఉంటా యని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా కన్వీనర్ పోతులయ్య, ఎంపిటిసి భాస్కర్, జోగి అంజినప్ప, బోయపాటి సుధాకర్; నెట్టెం వెంక టేష్, సర్పంచు రామాంజి నేయులు, రాజాకృష్ణ, దామోదర్, భానుకోట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎపిపిఎస్‌సి కార్యదర్శి అరుణ్‌కుమార్‌ను కలసిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ఎపిపిఎస్‌సి కార్యదర్శి అరుణ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ఎపిపిఎస్‌సి కార్యదర్శి హెచ్.అరుణ్‌కుమార్‌ను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ అతిథిగృహంలో బస చేసిన ఆయనను కలెక్టర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 36 కేంద్రాలలో 11,271 మంది అభ్య ర్థులు ఎపిపిఎస్‌సి గ్రూప్-4 పరీక్షలు రాయాల్సి ఉండగా, 5407 మంది గైర్హాజరు కావడం జరిగిందని, 5864 మంది పరీక్షలు వ్రాసినట్లు ఎపిపి ఎస్‌సి ప్రతినిధి బాబార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సందర ్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ కదిరి పట్టణం జడ్జిబంగ్లా సమీపంలోని ఎస్ఎంజెఎల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల మరియు కూటగుళ్ళ నందు బ్లూ బూమ్ డిగ్రీ కళా శాలల్లో నిర్వహిస్తున్న ఎపిపి ఎస్‌సి గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను ఆకి స్మికంగా తనిఖీ చేయడం జరిగింది.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆనంద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, జూలై 31, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వేమన స్వామి గుడి సమీపాన వైసిపి నాయకులు ఆనంద్‌రెడ్డి నూతన గృహప్రవేశ కర్యా క్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆనంద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్ర మంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపిపి రమణారెడ్డి, అమర్ నాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, జిలాన్, సమీవుల్లా, సింగి ల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, మరి యు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడికోసం బస్సు యాత్రలో ప్రభుత్వ విధానాన్ని తూర్పారబట్టిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

- పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు - మా బడి మాకు కావాలంటూ ప్లకార్డులతో చిన్నారుల నిరసన

బడికోసం బస్సు యాత్ర ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీలు

అధికారుకులకు వినతిపత్రాలు ఇస్తున్న దృశ్యం

గార్లదిన్నె, జులై 31 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో బడి కోసం బస్సు యాత్రలో భాగంగా ముగింపు రోజు అనంతపురం జిల్లాలో ప్రవేశించిన రోడ్డు మార్గాన ప్రయాణిస్తూ గార్లదిన్నె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టువంటి సమావేవంలో ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. విద్య నభ్యసించే విద్యార్థులను చదువుకు దూరం చేసే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని పిడిఎఫ్ ఫ్లోర్‌లీడర్ విరపు బాల సుబ్రహ్మణ్యం నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి పేదలను విద్యకు దూరం చేసే కుట్రలను నిరసి స్తూ, విలీనంపై విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించేందుకు పాఠశాలల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు బడి కోసం బస్సు యాత్ర ఆదివారం సాయంత్రం అనంతపురంలో ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలను కిలోమీటర్ దూరం పైగా ఉన్న పాఠశాలల్లో విలీనం చేసి మా బిడ్డలకు చదువును దూరం చేశారని వారు ఆరోపించారు. ఈ విలీనం ప్రక్రియలో అధికారుల అత్యు త్సాహం ప్రదర్శిస్తున్నారని ప్రజలు తల్లిదండ్రులు విద్యార్థులు ఎమ్మెల్సీల దృష్టికి తెచ్చారు. విలీనం వల్ల విద్యార్థులు కొత్త పాఠశాలలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్నారని వారికి చదువు లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసే పేరుతో పేదలను చదువుకు దూరం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతు న్నట్లుగా పాఠశాలల విలీనం నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడా లేదన్నారు. ఎమ్మెల్సీలు యండపల్లి శ్రీనివాసరెడ్డి, ఐ.వెంకటే శ్వరరావులు మాట్లాడుతూ.. తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రనజలు అధికారం కట్టబెడితే పిల్లల భవిష్యత్తును అంధకారం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం హేయమైన చర్య అని వారు విమర్శించారు. ఈ సంద్భంగా బడికోసం బస్స యాత్ర పేరుతో వచ్చిన ఎమ్మెల్సీలకు, ఉపాధ్యాయ సంఘ నాయకులకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తమ ఆవేదనను, గోడును వెల్లబుచ్చారు. తమ ఊర్లో బడిలోనే తమ పిల్లలు కొనసాగేలా చర్యలు తీసుకో వాలని కోరారు. ఇప్పటికే ఎమ్మెల్యేను అధికారులను కలిసి ప్రయోజనం లేదన్నారు. తమ బడిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మా బడి కావాలంటూ చిన్నారులు ప్రదర్శించిన ప్లకార్డులు పలువురిని ఆలోపింపజేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా కోటేశ్వరప్ప, గౌరవా ధ్యక్షులు రమణయ్య, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, ఉపాధ్యక్షులు రామప్ప, సరళ, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శిలు ప్రమీళ, అర్జున, రఘురామయ్య, హనుమంతరెడ్డి, నాగరాజు, సంజీవ్‌కుమార్, రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఈశ్వరయ్య, దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్ అబ్దుల్ వహాబ్, సీనియర్ నాయకులు మహ్మద్ జీలాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పరమేశ, ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా మంత్రి శ్రీరాములచే 'సిటీ రౌండ్స్'

విద్యార్థులతో ముచ్చటిస్తున్న జిల్లా మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, జూలై31, ప్రభాతవార్త ; రాష్ట్ర రోడ్డు, రవాణ శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి బి.శ్రీరాములు, జి ల్లాధికారి, జిల్లా ఎస్పీ, మహానగరపాలికె కమిషనర్, అధికారు లతో కలిసి బళ్లారిలో 'సిటీరౌం డ్స్' చేపట్టారు. తొలుత మున్సి పల్ హైస్కూల్‌ను సందరి ్శంచి హైస్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల కట్టడాలను పరిశీలించారు. పాంశాల గదులు, పిల్లలు కూర్చొనే బెంచీలను పరిశీలించారు. విద్యార్థుల నుంచి సమస్యలు తెలుసుకున్న మంత్రి హైస్కూల్ పాలక మండలి వారికి సూచన లు చేసి వెంటనే పీఠోపకరణాలు విద్యార్థు లకు సమకూర్చాలని, త్వరితగతిన తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం తారానాథ్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఆస్పత్రిని సందర్శించిన మంత్రి శ్రీరాములు పరిశీలన జరిపారు. ఆస్పత్రిలో రోగుల వార్డుని, రోగులకు అందజేస్తున్న సేవలను పరిశీలించి ఆస్పత్రి వైద్యాధికాంలకు పలు సూచనలు చేశారు. నగరం మధ్యలో ఉన్న బసవన్నకుంటలో ఉన్న కలుషిత నీరు తొలగిం చాల ని, ఆ భాగాన్ని పూర్తిగా మట్టితో మూసివేసి దోమలు, అంటువ్యాధులు ప్రబ ల కుండా చూడాలని సంబంధిత మహానగరపాలికె అధికారులకు మంత్రి చెప్పారు. ఈ ప్రాంతంలో వాకింగ్‌కు స్థానిక ప్రజలకు అనుకూలం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. అదేవిధంగా శివలింగ నగర్‌ను సంద ర్శించి పరిశీలించిన మంత్రి డ్రెయినేజీ స్వచ్ఛత చేపట్టాలని చెప్పారు. పార్వతీ నగర్‌లోని ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌ను సందర్శించిన మంత్రి, స్కూల్ కాంపౌండ్ గోడ నిర్మాణంతో పాటు పాఠశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని జిల్లాధికారికి మంత్రి సూచించారు. ఈ సందర్భ ంలో జిల్లాధి కారి పవన్‌కుమార్‌మాలపాటి, జిల్లా ఎస్పీ సైదులు అడావత్, మాజీ ఎంపీ జె.శాంత, బుడా అధ్యక్షుడు పాలన్న, కార్పొరేషన్ కమిషనర్ రుద్రేష్ తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.